ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 31.07.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1, విశ్వసనీయమైన పరీక్ష వ్యవస్థ నిర్మించేందుకు ప్రభుత్వం వరుసగా చర్యలు తీసుకుంటోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. పార్లమెంట్ పబ్లిక్ పరీక్షల బిల్లును ఆమోదించింది.

2. సముద్రయాన రంగం ఇటీవల భౌగోళికంగా వచ్చిన అంతరాయాల నుంచి పాఠాలు నేర్చుకుని మన భవిష్య సముద్ర ప్రణాళికలు రూపొందించాలని కేంద్ర నౌకాయన మంత్రి శర్బానంద్ సోనోవాల్ చెప్పారు.

3. దేశంలో అనేక చోట్ల భారీ వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తం అయింది.

4. గ్లాస్గో కామన్ వెల్త్ క్రీడలలో మన దేశానికి చెందిన వెయిట్ లిఫ్టర్ లవ్ ప్రీత్ సింగ్ పురుషుల 110 కేజీల విభాగంలో వెండి పతకం గెలుచుకున్నారు.

**PM - PE BILL**:

నమ్మదగిన పరీక్షా విధానాన్ని రూపొందించడానికి ప్రభుత్వం నిరంతరం ఒక్కో అడుగు ముందుకు వేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. సోషల్ మీడియాలో విడుదల చేసిన ఒక వీడియో సందేశంలో మోదీ మాట్లాడుతూ, గత అనేక దశాబ్దాలుగా ప్రతి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పేపర్ లీక్ సమస్యను ఎదుర్కొన్నాయని, ఇది విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడేసిందని తెలిపారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రాలలో కేంద్రంలో దేశవ్యాప్తంగా విద్య పరీక్షా విధానంలో సంస్కరణలు చాలా ముఖ్యమైనవని ఆయన అన్నారు. కఠినమైన చట్టపరమైన నిబంధనలతో కూడిన బిల్లును పార్లమెంటు ఆమోదించిందని ప్రధానమంత్రి తెలిపారు. విద్యార్థులను కష్టం నుంచి రక్షించడానికి వికసిత్ భారత్ పునాదిని బలపరచడానికి పారదర్శకమైన, సాంకేతికత ఆధారిత పరీక్షా విధానం,

బలమైన పేపర్ లీక్ వ్యతిరేక చట్టాలు  పరీక్షా మాఫియాపై కఠినమైన చర్యలు చాలా ముఖ్యమని ఆయన చెప్పారు.

బైట్ ... నరేంద్రమోదీ, ప్రధానమంత్రి

NSD

**RS - EXAM BILL**:

పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (అన్యాయమైన మార్గాల నిరోధక) సవరణ బిల్లు, 2026ను పార్లమెంటు ఆమోదించింది. ఈ బిల్లును బుధవారం లోక్‌సభ ఆమోదించింది. రాజ్యసభ  నిన్న ఆమోదించింది.  భోజన విరామ అనంతర సభ తిరిగి సమావేశమైనప్పుడు, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు  పెన్షన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ బిల్లును ప్రవేశపెట్టారు. బిల్లుపై చర్చకు ఏడు గంటలు కేటాయించినట్లు చైర్మన్ సి.పి. రాధాకృష్ణన్ తెలిపారు. ఈ చట్టంలో పదేళ్ల వరకు జైలు శిక్ష, పది కోట్ల రూపాయల వరకు జైరిమానా, దోషుల ఆస్తుల జప్తు వంటి కఠినమైన శిక్షలతో పాటు అనేక ముఖ్యమైన నిబంధనలు చేర్చారు. కేసుల సత్వర పరిష్కారాన్ని నిర్ధారించడానికి, ప్రతి రాష్ట్ర ప్రభుత్వం  కేంద్రపాలిత ప్రాంత యంత్రాంగం రోజువారీ విచారణ కోసం ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని ఈ చట్టం నిర్దేశిస్తుంది. ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన తేదీ నుండి మూడు నెలలలోపు విచారణ పూర్తి కావాలి. బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, సిబ్బంది  పీఎంఓ శాఖల సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ఈ సమస్య భారతదేశంలోని ప్రతి పౌరుడిని ప్రభావితం చేస్తుందని  ఈ దేశంలోని ప్రతి పౌరుడితో దీనికి సంబంధం ఉందని అన్నారు. దేశంలో పేపర్ లీక్‌లను నివారించడానికి, విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయడానికి ప్రభుత్వం చేసిన ప్రయత్నాలను కూడా సింగ్ జాబితా చేశారు.

బైట్ ... జితేంద్ర సింగ్, కేంద్ర మంత్రి

చర్చను ప్రారంభిస్తూ, ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ, కొత్త బిల్లులో ప్రభుత్వం కేవలం పైపై మార్పులు మాత్రమే చేసిందని, పబ్లిక్ పరీక్షలలో అక్రమాలను

అరికట్టడానికి ప్రతిపాదిత సవరణలు ప్రభావవంతంగా ఉండవని అన్నారు. తాము ప్రతిపాదిత బిల్లుకు మద్దతు ఇస్తున్నప్పటికీ, పారదర్శకమైన పేపర్-లీక్ లేని పరీక్షలను నిర్ధారించడానికి ఇందులో చాలా కఠినమైన నిబంధనలు లేవని ఆయన అన్నారు.

బైట్ ... మల్లికార్జున ఖర్గే, ప్రతిపక్ష నేత

NSD

**SC-DELHI PROTESTS**:

జాతీయ రాజధానిలో ఇటీవలి విద్యార్థుల నిరసనల సమయంలో పెల్లెట్ గన్ల ( సన్నని తూటాలు పేల్చే తుపాకులు) వినియోగం వల్ల గాయపడిన వ్యక్తులకు సరైన వైద్య చికిత్స అందించాలని సుప్రీంకోర్టు ఢిల్లీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం, జంతర్ మంతర్ ఢిల్లీలోని ఇతర ప్రాంతాలలో నిరసన తెలుపుతున్న విద్యార్థులపై మెటాలిక్ పెల్లెట్ గన్లను ఉపయోగించారంటూ దాఖలైన పిటిషన్‌ను విచారించింది. విచారణ సందర్భంగా, అసాధారణ పరిస్థితులలో మాత్రమే పెల్లెట్ గన్లను ఉపయోగించడానికి పోలీసు నిబంధనలు అనుమతిస్తాయని, నిబంధనలను స్వయంగా సవాల్ చేయనంత వరకు అటువంటి ఆయుధాల వినియోగాన్ని చట్టవిరుద్ధంగా పరిగణించలేమని ధర్మాసనం పేర్కొంది. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల్లో భాగంగా గుంపులను చెదరగొట్టడానికి పంప్-యాక్షన్ రైఫిల్స్ ప్రొజెక్టైల్-యాక్షన్ గన్ల నుండి కాల్చే మెటాలిక్ లేదా పాక్షికంగా మెటాలిక్ ప్రొజెక్టైల్స్ వాడకాన్ని దశలవారీగా నిలిపివేయాలని లేదా నిషేధించాలని పిటిషనర్లు కోరారు.

NSD

**SONOWAL-MEETING**:

**సముద్రయాన రంగంలో** నిర్దేశిత గడువులను ఖచ్చితంగా పాటిస్తూ ప్రధాన ప్రాజెక్ట్ల అమలును వేగవంతం చేయాలని కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ అధికారులను ఆదేశించారు. మంత్రిత్వ శాఖ వికసిత్ భారత్ లక్ష్యాలపై నిర్వహించిన

ఉన్నత స్థాయి సమీక్షా సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దేశ దీర్ఘకాలిక సముద్ర రంగ ఆశయాలను సాధించడానికి మంత్రిత్వ శాఖ, ప్రధాన ఓడరేవులు భారత లోతట్టు జలమార్గాల ప్రాధికార సంస్థ ( IWAI) అధికారులు సమన్వయంతో పనిచేయాలని సోనోవాల్ కోరారు. భవిష్యత్ ప్రణాళికా రచనలో ప్రపంచవ్యాప్తంగా జరిగిన అంతరాయాల నుండి పాఠాలు నేర్చుకోవడం ద్వారా సంస్థాగత పటిష్టతను మరింత బలపరచాలని ఆయన అధికారులను పిలుపునిచ్చారు. మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని విస్తరించడం, దేశీయ తయారీని ప్రోత్సహించడం ప్రపంచ మార్కెట్లో పోటీతత్వాన్ని పెంపొందించడం ద్వారా భారతదేశాన్ని ప్రపంచంలోని ప్రముఖ సముద్ర ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా నిలబెట్టాలని మంత్రి చెప్పారు.

NSD

**C R PAATIL-MEETING**:

కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయ్, ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీలతో ఒక సమావేశానికి అధ్యక్షత వహించి, మహానది జల వివాదానికి సామరస్యపూర్వక పరిష్కారాన్ని సులభతరం చేశారు. ఈ సమావేశానికి జలశక్తి మంత్రిత్వ శాఖ, సెంట్రల్ వాటర్ కమిషన్ ( CWC) రెండు రాష్ట్రాల ప్రభుత్వాల సీనియర్ అధికారులు కూడా హాజరయ్యారు. సమావేశాన్ని ఉద్దేశించి పాటిల్ మాట్లాడుతూ, మహానది రెండు రాష్ట్రాలలోని లక్షలాది మంది ప్రజలకు జీవనాడి అని పేర్కొన్నారు. న్యాయమైన, స్థిరమైన పరస్పర అంగీకారయోగ్యమైన పరిష్కారాన్ని సాధించడానికి చర్చలు మార్గాలని ఆయన నొక్కిచెప్పారు.

NSD

**KERALAM – RAIN**:

కేరళలో ఈరోజు 14 జిల్లాల్లో 11 జిల్లాలకు అక్కడక్కడా అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని సూచిస్తూ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. మిగిలిన మూడు జిల్లాలు అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎల్లో అలర్ట్ పరిధిలో ఉన్నాయి. కేరళలో

రేపు కూడా భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. రేపు తొమ్మిది జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేయబడుతుంది.

NSD

**GUJARAT-RAIN**:

భారత వాతావరణ శాఖ ( ఐఎండీ) తీవ్రమైన వాతావరణ హెచ్చరికను జారీ చేసింది, దీని ప్రకారం రాబోయే నూటయాభై ఎనిమిది గంటల్లో గుజరాత్‌లోని విస్తృత ప్రాంతాలలో భారీ నుండి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆగస్టు 1 వరకు మత్స్యకారులు చేపల వేటకి సముద్రంలోకి వెళ్లవద్దని ఖచ్చితంగా హెచ్చరించబడ్డారు. గుజరాత్‌లో రుతుపవనాల పరిస్థితి తీవ్రంగా ఉంది , అహ్మదాబాద్, ఆనంద్, సూరత్, నవసారి వల్సాద్‌తో సహా మధ్య దక్షిణ గుజరాత్‌ను కవర్ చేస్తూ నేడు 13 జిల్లాలకు ఐఎండీ అత్యంత భారీ వర్షాల కోసం రెడ్ అలర్ట్ జారీ చేసింది.

NSD

**ODISHA FLOOD**:

మహానది నవాటికలో వరద నీరు భారీగా పెరుగుతుండటంతో ఒడిశాలో హై అలర్ట్ కొనసాగుతోంది. ఈ సీజన్‌లోనే అత్యధిక వరద ప్రవాహం ఈ సాయంత్రానికి ముండలికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. వరద పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో కొత్తగా వర్షపాత హెచ్చరికలు ఆందోళన కలిగిస్తుండగా, ప్రభావిత జిల్లాల్లో సహాయక చర్యలు, రక్షణ నిఘాను ముమ్మరం చేశారు.

NSD

**POJK PROTESTS**:

పాకిస్తాన్ భద్రతా బలగాలు ఈ వారం ప్రారంభంలో పౌరులపై జరిపిన క్రూరమైన అణచివేత కారణంగా 40 మందికి పైగా మరణించడంతో, పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్‌లో (PoJK) నిరసనలు కొనసాగాయి. ప్రాథమిక హక్కులను డిమాండ్ చేస్తూ నిరసన తెలుపుతున్న

మహిళా ఆందోళనకారులను ఆక్రమిత ప్రాంతంలోని స్థానిక అధికారులు ఇప్పుడు టార్గెట్ చేయడం ప్రారంభించారు. రావాలాకోట్ మీర్పూర్‌లో పెద్ద సంఖ్యలో గుమిగూడి అణచివేతకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న మహిళా నిరసనకారులపై పాకిస్తాన్ భద్రతా బలగాలు కాల్పులు జరిపాయి.

NSD

**CWG MEDALS**

కామన్వెల్త్ క్రీడలలో గ్లాస్గోలో నిన్న రాత్రి జరిగిన పోటీలలో పురుషుల 110 కేజీల విభాగంలో భారత వెయిట్‌లిఫ్టర్ లవ్‌ప్రీత్ సింగ్ రజత పతకాన్ని గెలుచుకోగా , మహిళల డిస్కస్ త్రోలో సీమ కలిరామ్నా కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఎనిమిదవ రోజు భారతదేశం 17 పతకాలతో 10వ స్థానంలో నిలిచింది.

NSD

**RS - EXAM BILL**: Parliament has passed the Public Examinations (Prevention of Unfair Means) Amendment Bill, 2026 with the Rajya Sabha approving it yesterday. The Bill was passed by the Lok Sabha on Wednesday. When the House reassembled post-lunch, Minister of State for Personnel, Public Grievances and Pensions Dr Jitendra Singh moved the bill. Chairman C P Radhakrishnan said that seven hours have been allocated for the discussion on the bill. The legislation incorporates several significant provisions, including stringent penalties such as imprisonment for up to ten years, fines of up to ten crore rupees, and the seizure of the properties of convicted offenders. To ensure the expeditious disposal of cases, the legislation mandates that every State Government and Union Territory Administration establish Special Fast Track Courts for the day-to-day trial. The trials must be concluded within three months from the filing of the chargesheet. Replying to the discussion on the Bill, Minister of State for Personnel and PMO, Dr Jitendra Singh said this issue touches every citizen of India and has stake with every citizen of this country. Mr. Singh also listed the government’s efforts to prevent paper leaks and to reform the education system in the country. **(S/B JITENDRA SINGH)** Initiating the discussion, Leader of the Opposition Malikarjun Kharge said the government has made only cosmetic changes in the new bill and the

proposed amendments will not be effective to curb malpractices in the public examinations. He said, though the Congress supports the proposed bill but it lacks very stringent provisions to ensure transparent and paper-leak-free examinations. **(Byte - Malikarjun Kharge)**

**SC-DELHI PROTESTS**: The Supreme Court today directed the Delhi government to provide proper medical treatment to persons injured by the alleged use of pellet guns during recent students' protest in the national capital. The three judge bench led by Chief Justice of India Surya Kant was hearing a plea alleging the use of metallic pellet guns on students protesting at Jantar Mantar and other parts of Delhi. During the hearing, the bench said that police rules permit the use of pellet guns in exceptional circumstances and said that unless the rules themselves are challenged, the use of such weapons cannot be considered illegal. The petitioners sought a direction to phase out or prohibit the use of metallic or partially metallic kinetic projectiles fired from pump-action rifles and projectile-action guns for dispersing civilian crowds during law enforcement operations.

**SONOWAL-MEETING**: Union Minister for Ports, Shipping and Waterways Minister Sarbananda Sonowal has directed officials to accelerate implementation of flagship projects while maintaining strict adherence to timelines. Chairing a high-level review meeting on the Ministry's Viksit Bharat targets, Mr Sonowal urged officials across the Ministry, major ports and the Inland Waterways Authority of India (IWAI) to work with a unified approach to achieve the country’s long-term maritime ambitions. He further called on officials to strengthen institutional resilience by incorporating lessons from global disruptions into future planning..

**C R PAATIL-MEETING**: Union Jal Shakti Minister C. R. Paatil, today chaired a meeting with Chief Minister of Chhattisgarh Vishnu Deo Sai, Odisha Chief Minister Mohan Charan Majhi to facilitate an amicable settlement of the Mahanadi Water Dispute. Senior officers of the Ministry of Jal Shakti, the Central Water Commission (CWC), and the Governments of both the States also attended the meeting. Addressing the meeting, Mr Paatil noted that Mahanadi is a lifeline for millions of people in both the States. He emphasized that dialogue, technical cooperation and mutual

trust are the most effective means of achieving an equitable, sustainable and mutually acceptable solution.

**KERALAM – RAIN**: In Keralam, orange alert indicating isolated very heavy rain has been declared in 11 of the 14 districts today. Remaining three districts are under yellow alert predicting isolated heavy rain. Heavy rain is expected in Keralam tomorrow also. Nine districts will be under Orange alert tomorrow.

**GUJARAT-RAIN**: India Meteorological Department has issued a severe weather warning, forecasting heavy to extremely heavy rainfall across widespread parts of Gujarat over the next forty-eight hours. Fishermen have been strictly advised not to venture into the sea till August 1. ***"The monsoon situation in Gujarat remains critical, as the IMD has issued a red alert for very heavy rainfall for 13 districts today, covering Central and South Gujarat, including Ahmedabad, Anand, Surat, Navsari, and Valsad. Authorities and disaster management teams remain on high readiness across all high-risk areas.***

**ODISHA FLOOD**: Odisha remains on high alert as floodwaters continue to swell the Mahanadi river system, with the season's biggest flood discharge expected to reach Mundali by this evening. Rescue, relief and surveillance have been intensified across the affected districts, while fresh rainfall warnings have raised concerns over the evolving flood situation.

**POJK PROTESTS**: Protests continued in Pakistan-occupied Jammu and Kashmir (PoJK) following a brutal crackdown by Pakistani security forces on civilians earlier this week, which left more than 40 people dead. Local authorities in the occupied region have now begun targeting women protesters demanding basic rights. Pakistani security forces opened fire on women demonstrators gathered in large numbers in Rawalakot and Mirpur, where they were raising slogans against the crackdown.

**CWG MEDALS**: In Commonwealth Games, Indian Weightlifter Lovepreet Singh won a silver medal in the men's 110 kg category while Seema Kaliramna bagged a bronze medal in women's discus throw at Glasgow last night. Australia continued to lead the standings with 110 medals while

India were 10th with 17 medals on Day 8. India’s medal count includes three gold, 10 silver and four bronze.